ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 23.03.2024 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రానున్న లోక్ సభ ఎన్నికల్లో హైదరాబాద్ లో ఓటింగ్ శాతం పెరుగుతుందని తెలంగాణా బిజేపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆశాభావం వ్యాయక్తం చేశారు.
2. మాజీ మంత్రి Padmarao Goud BRS తరఫున Secunderabad Lok Sabha స్థానం నుంచి పోటీ చేస్తారు. BJP అభ్యర్థిగా Kishan Reddy Congress తరఫున Danam Nagendar పోటీలో ఉన్నారు.
3. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఢిల్లీలోని rouse అవెన్యూ కోర్టు ఈరోజు భారత రాష్ట్ర సమితి నాయకురాలు కే కవిత అండ్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ నిర్బంధాన్ని ఈనెల 26వ తేదీ వరకు పొడిగించింది
4. పర్యావరణ పరిరక్షణకు మద్దతుగా ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ఈ రాత్రే 8.30 నుంచి 9.30 వరకు అర్థ hour పాటించనున్నారు.
5. రాష్ట్రంలో రేపటి నుంచి ఉష్ణోగ్రతలు పెరుగుతాయని Hyderabad వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

………………………………………………………………..

**KISHAN REDDY:** తెలంగాణలో మొత్తం 17 లోక్సభ స్థానాల్లో బిజెపి ఒంటరిగా పోటీ చేస్తుందని కేంద్రమంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి చెప్పారు ఈరోజు హైదరాబాదులో విలేకరులతో మాట్లాడుతూ డి ఆర్ ఎస్ నాయకుల పై ఉన్న అవినీతి కేసులపై సిబిఐ దర్యాప్తుకు కోరకుండా కాంగ్రెస్ ప్రభుత్వం సమయం వృధా చేస్తోందనే ఆరోపించారు తన వంద

రోజుల పాలనలో కాంగ్రెస్ పార్టీ కేవలం ప్రకటనలే తప్ప కార్యాచరణ చేయడం లేదని కూడా ఆయన విమర్శించారు. మద్యం కుంభకోణంలో తన కుటుంబ సభ్యులు ఎవరికి ప్రమేయం లేదని రుజువు చేయాలని ఆయన చంద్రశేఖర రావును సవాల్ చేశారు. దర్యాప్తులో ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ అన్ని రకాల సాక్షాధారాలు సమర్పించిందని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ఓటింగ్ శాతం ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో కేవలం 40% పోలింగ్ నమోదు కావడం పట్ల కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు రానున్న ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవడం ముఖ్యమని ఆయన చెప్పారు సికింద్రాబాద్ నియోజకవర్గం సందర్శించిన సందర్భంగా ఈరోజు మాట్లాడుతూ కిషోర్ రెడ్డి ఓటు అనేది కేవలం ఒక హక్కు మాత్రమే కాదని ఒక బాధ్యత కూడా అని అన్నారు ఓటర్లు అంతకుముందు కాంగ్రెస్ పాలనకి నరేంద్ర మోడీ నేతృత్వంలో ఉన్న ప్రస్తుత ప్రభుత్వానికి మధ్య ఉన్న విభేదం వ్యత్యాసాలను తేడాలను జి కిషన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు రానున్న ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవడం ముఖ్యమని ఆయన చెప్పారు సికింద్రాబాద్ నియోజకవర్గం సందర్శించిన సందర్భంగా ఈరోజు మాట్లాడుతూ కిషోర్ రెడ్డి ఓటు అనేది కేవలం ఒక హక్కు మాత్రమే కాదని ఒక బాధ్యత కూడా అని అన్నారు ఓటర్లు అంతకుముందు కాంగ్రెస్ పాలనకి నరేంద్ర మోడీ నేతృత్వంలో ఉన్న ప్రస్తుత ప్రభుత్వానికి మధ్య ఉన్న తేడాలను గుర్తించి ఓటు వేయాలని కిషన్ రెడ్డి కోరారు.

**SECUNDERABAD:**

లోక్సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానానికి బి.ఆర్.ఎస్ మాజీ మంత్రి పద్మారావు గౌడ్ ను అభ్యర్థిగా ప్రకటించింది పద్మారావు గౌడ్ ప్రస్తుతం సికింద్రాబాద్ నియోజకవర్గంలో పార్టీ ఎమ్మెల్యేగా ఉన్నారు 2014 నుంచి 18 వరకు ఆయన ఎక్సైజ్ ప్రొహిబిషన్ క్రీడలు యువజన సేవల మంత్రిగా కెసిఆర్ మంత్రి వర్గంలో పనిచేస్తారు అనంతరం రాష్ట్ర శాసనసభ ఉప స్పీకర్ గా కూడా ఉన్నారు. భారతీయ జనతా పార్టీ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని తిరిగి సికింద్రాబాద్ సనాల్లో నిలబెట్టగా కాంగ్రెస్ పార్టీ ఇటీవల టిఆర్ఎస్ పార్టీ నుంచి రాజీనామా చేసిన దానం నాగేందర్ ను సికింద్రాబాద్ లోక్సభ నియోజకవర్గంలో పోటీలో నిలబెట్టింది. కాగా

భువనగిరి నుంచి కె.మల్లేశ్, నల్లగొండ నుంచి కంచర్ల కృష్ణారెడ్డి బి ఆర్ యస్ అభ్యర్థులుగా చంద్రశేఖర్ రావు ప్రకటించారు. దీంతో మొత్తం 17 లోక్ సభ స్థానాలకు గాను, 16 స్థానాలకు బి ఆర్ యస్ అభ్యర్థులను ఖరారు చేసినట్టు అయింది. ఇంకా ఒక్క హైదరాబాద్ స్థానం మాత్రం పెండింగ్ లో ఉన్నది.

**CHEVELLA:**

2019లో చేవెళ్ల లోక్సభ నియోజకవర్గంలో విజేత రన్నర్ అప్ ఈసారి వేరువేరు పార్టీల టికెట్లపై మరోసారి ఎన్నికల్లో కలపడం అన్నారు భారత రాష్ట్ర సమితి తనకు టికెట్ ఇచ్చేందుకు నిరాకరించడంతో ప్రస్తుత ఎంపీ జి రంజిత్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నికలు పోటీచేనున్నారు కాంగ్రెస్ పార్టీలో చేరిన రెండు రోజులకు రంజిత్ రెడ్డి రాష్ట్ర అధికార ప్రతి నుంచి టికెట్ పొందగలిగారు ఆయన భారతీయ జనతా పార్టీకి చెందిన కొండ విశ్వేశ్వర్ రెడ్డి తోను బీహార్ ఎస్ కి చెందిన కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తోను పోడి పడనున్నారు హైదరాబాద్ శివాలలలో ఉన్న శాసనసభ నియోజకవర్గాలతో కూడిన చేవెళ్ల నియోజకవర్గం రాజకీయంగా కీలకం 2014లో అప్పుడు టిఆర్ఎస్ టికెట్ పై ఎన్నికైన విశ్వేశ్వర్ రెడ్డి గత ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి పరాజ్యం పాలయ్యారు ఈసారి ఆయన బిజెపి టికెట్ పై తన రాజకీయ అదృష్టాన్ని పరీక్షించు కొంటున్నారు. హార్ట్ ట్రిక్ విజయం సాధించాలని చూస్తున్న బి.ఆర్.ఎస కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ను ఈ ఎన్నికలు పోటీలో నిలబెడుతుంది తెలంగాణలో ఎన్నికల్లో పోటీ చేయరాదని టిడిపి నిర్ణయించిన అనంతరం జ్ఞానేశ్వర్ తన పదవికి రాజీనామా చేసారు నియోజకవర్గాల పునర్ నిర్వచనంలో భాగంగా 2009లో ఏర్పాటైన చేవెళ్లలో ఎంతవరకు మూడుసార్లు ఎన్నికలు జరిగాయి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎస్ జైపాల్ రెడ్డి 2009లో ఇక్కడ ఎన్నికల్లో విజయం సాధించారు.

Desk

**NIRANJAN:**

G.NIRANJAN, TPCC Sr. Vice-President & Chairman, Election Commission Coordination Committee దేశంలో ఎన్నికలు ఏకపక్షంగా జరిగేవిధంగా కేంద్రంలో అధికారంలో వున్న

బిజెపి కుట్ర పన్నుతోందని, దేశవ్యాప్తంగా సిబిఐ, ఇడి ఆదాయపు పన్ను శాఖలు జరుపుతున్న దాడులు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయని తెలంగాణా పీ సీ సీ ఉపాధ్యక్షుడు జీ నిరంజన్ ఆరోపించారు. ఈరోజు కాంగ్రెస్ పార్టీ కార్యలయం గాంధీ భవన్ లో విలేఖరులతో మాట్లాడుతూ ఆయన, ప్రతిపక్షాలను లక్ష్యంగా చేసుకుని బిజెపి కేంద్ర ఏజెన్సీలను ఉపయోగించి, ప్రతిపక్ష పార్టీల, ప్రతిపక్ష నాయకుల దృష్టి ఎన్నికలపై కాకుండా ఉక్కిరి బిక్కిర చేసే ప్రయత్నం చేస్తున్నదన్నారు. ఇదే విషయమై I.N.D.I.A. కూటమి సభ్యులు నిన్న చీఫ్ ఎలక్షన్ కమీషనర్ రాజీవ్ కుమార్ ను కలిసి దేశంలో ఎన్నికలు సజావుగా, నిస్పక్షపాతంగా జరపడానికి తీసుకోవలసిన చర్యలను తీసుకోవాలని సూచించారని ఆయన చెప్పారు.

SDP

**KAVITHA:**

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఢిల్లీలోని rouse అవెన్యూ కోర్టు ఈరోజు భారత రాష్ట్ర సమితి నాయకురాలు కే కవిత అండ్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ నిర్బంధాన్ని ఈనెల 26వ తేదీ వరకు పొడిగించింది మనీ లండరింగ్ కేసుకి సంబంధించి ఆమెను ఈడి అరెస్టు చేసిన విషయం సూపర్ కి తెలుసు ప్రత్యేక సి.బి.ఐ జడ్జి కావేరి భవేజా అంతకుముందు టిఆర్ఎస్ నాయకురాలు తన ఎదుట హాజరు అయినప్పుడు ఈ ఆదేశాలు సరిచేశారు హెన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ నిర్బంధ ముగియడంతో మరొక ఐదు రోజులపాటు కవితను రిమాండ్కు పంపాలని కోర్టుని ఈడి కోరారు. నిన్న సుప్రీంకోర్టు ఈ కేసులో కవిత బెయిల్ దరఖాస్తును తిరస్కరిస్తూ ఆమె విచారణ న్యాయస్థానాన్ని ఆశ్రయించాలని ఆదేచింది తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కవిత ఆ కేసులు తనకు బెయిల్ ఇవ్వవలసిందిగా దరఖాస్తు చేసుకున్నారు అయితే ఈ దశలు బెయిల్ దరఖాస్తును పరిశీలించే అవకాశం లేదని ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ తరఫున హాజరైన ప్రత్యేక న్యాయవాది కోర్టుకి విన్నవించారు. కవిత బంధువు అఖిలా ఇంట్లో ఈరోజు సోదాలు జరిగాయి.

NSD

**EARTH HOUR:**
ఈరోజు హైదరాబాదులో ఎర్త్ అవర్ పాటించనున్నారు ఈ సందర్భంగా నగరంలో ఉన్న అన్ని కీలక వారసత్వ కట్టడాల్లో లైట్లు ఆపివేస్తారు తెలంగాణలో ప్రభుత్వ కార్యాలయాలు సంస్థల్లో కూడా రాత్రి 8 గంటల 30 నిమిషాల నుంచి గంట పాటు విద్యుత్ ఆఫ్ చేయనున్నారు వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్ వార్షికంగా చేపట్టే ఈ కార్యక్రమం లో భాగంగా మార్చి నెల 23వ తేదీన ఎర్త్ అవర్ నిర్వహిస్తారు, పర్యావరణ పరిరక్షణ సుస్థిర పర్యావరణాన్ని ప్రోత్సహించేందుకు ఈ ఎర్త్ అవర్ లైట్లు ఆపేసే కార్యక్రమాన్ని చేపడతారు వ్యక్తులు సమాజాలు వ్యాపారాలు అత్యవసరం కానీ లైట్లను ఆపివేయాలని గంట పాటు అన్ని రకాల విద్యుత్ పరికరాలను కూడా ఆపి ఉంచాలని డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ ప్రపంచ వ్యాప్తంగా ప్రజలకు విజ్ఞప్తి చేసింది.
DESK

**TEMPARATURES:** రాష్ట్రంలో రేపటి నుంచి అధిక స్థాయి లో ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. వచ్చే ఐదు రోజులు ఉష్ణోగ్రతలు గరిష్ట స్థాయికి చేరతాయని , ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపింది. రానున్న ఐదు రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు రెండు డిగ్రీల నుంచి మూడు డిగ్రీల మేరకు పెరగవచ్చునని తెలుస్తోంది దక్షిణ దిశ నుంచి తక్కువ ఎత్తులో వేడి గాలులు వీస్తున్న కారణంగా ఉష్ణోగ్రతలు పెరుగుతాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు..
DESK

**SC-PD:** రాజ్యాంగంలో పొందుపరిచిన మౌలిక హక్కులను విస్మరించి పదేపదే నేరస్తులను నివారణ చర్యగా నిర్బంధించడం పట్ల సుప్రీంకోర్టు తెలంగాణ ప్రభుత్వాన్ని పోలీసులను విమర్శించింది. ఒక గొలుసు దొంగని ముందస్తు జాగ్రత్తగా నివారించిన కేసుకి సంబంధించి ఈనెల 21వ తేదీన ఉత్తర ఇచ్చేస్తూ సుప్రీంకోర్టు అధికారులు విచక్షణారహితంగా పిడి చట్టాన్ని వాడరాదని హెచ్చరించింది. నిర్బంధను రద్దు చేస్తూ నిర్బంధ వ్యక్తి శాంతిభద్రతలకు ఎటువంటి

వికాసం కలిగించే అవకాశం లేదని అతనిపై పిడి చట్టాన్ని విధించవలసిన అవసరం లేదని పేర్కొంది.
Desk

**WARANGAL TB:** ప్రపంచ క్షయ ముక్తి దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఈరోజు ఒక కార్యక్రమం నిర్వహించింది జిల్లా వైద్య అధికారి డాక్టర్ కె వెంకటరమణ మాట్లాడుతూ 2025 ఆఖరి కల్లా వరంగల్ జిల్లాను తీపి రహిత జిల్లాగా మార్చాలని పిలుపునిచ్చారు క్షయ వ్యాధి లక్షణాలు కలిగిన వారిని గుర్తించి పరీక్షించాలని వారికి పూర్తిస్థాయి చికిత్స అందించాలని ఆయన చెప్పారు.

**KARIMNAGAR CROP LOSS:** కరీంనగర్ జిల్లాలో ఇటీవలి వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటల వివరాలను సమగ్ర పద్ధతిలో సేకరించాలని జిల్లా కలెక్టర్ పామలాసపతి అధికారులను ఆదేచారు. గన్నేరువరం మండలంలో కాసింపేట పరువెల్ల గ్రామాల్లో వర్షాల కారణంగా దెబ్బతిన్న సన్నవర్ మొక్కజొన్న పంటలను ఆమె పరిశీలించారు. దెబ్బతిన్న పంటల వివరాలను అతి త్వరగా సేకరించాలని నివేదిక సమర్పించాలని ప్రతి రైతుకు కూడా సహాయం అందించాలని ఆమె ఆదేశించారు.

**NLG-DFO:**

వేసవిలో నల్లమల అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల సంరక్షణకు అటవీ శాఖ ఆధ్వర్యంలో చర్యలు చేపడుతున్నామని నల్లగొండ జిల్లా ఎఫ్డీఓ సర్వేశ్వర్ తెలిపారు. జిల్లాలోని దేవరకొండ డివిజన్ లోని  చిత్రియాల, కంబాలపల్లి, పాత కంబాలపల్లి, పెద్దమూల ప్రాంతాల్లోని నల్లమల అటవీ ప్రాంతమున్న అటవీ ప్రాంతాన్ని పరిశీలించి బీట్ ఆఫీసర్లకు పలు సూచనలు చేశారు. వేసవిలో వన్య ప్రాణుల దాహార్తి తీర్చేందుకు సాసర్ పిట్స్ లో నీటిని నింపడంతో పాటు అవసరమైన ప్రాంతాల్లో బోర్లు వేయించాలని సూచించారు. ఆకురాలే కాలం కావడం వల్ల

అటవీ ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేసి అడవి జంతువుల సంచారాన్ని గుర్తించి ఆ దిశగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

PTC

**RICE MILLERS:**

వరంగల్ జిల్లాలో 2022 23 వర్షాకాలంలో భారత ఆహార సంస్థకు పౌర సరఫరాల సంస్థకు ఇవ్వవలసిన వరి ధాన్యం ఇవ్వనందుకు జిల్లా అధికారులు రైస్ మిల్లర్లపై కేసులు నమోదు చేస్తున్నారు. జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ సంధ్యారాణి ఈ విషయం తెలియజేస్తూ సంఘం మండలం పల్లారిగూడ మహాలక్ష్మి బిన్నీ రైస్ మిల్, గోరేకుంట జయ ఇండస్ట్రీస్ చెన్నారావుపేట లక్ష్మీ గణపతి రైస్ మిల్ నర్సంపేట శ్రీ వీరభద్ర మోడrn రైస్ మిల్ వారిపై చర్య తీసు కుంటున్నట్లు వెల్లడించారు.

PTC

**ATCOTE:**

భారత వైమానిక దళానికి చెందిన ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ ఆఫీసర్ శిక్షణ సంస్థలో ఈరోజు గ్రాడ్యుయేషన్ కార్యక్రమం జరిగింది. ఎయిర్ ట్రాఫిక్ సర్వేలెన్స్ సర్వీస్ 147 కోర్స్ ఎయిర్ ట్రాఫిక్ మేనేజ్మెంట్ అండ్ air laws బేసిక్ 111వ నెంబర్ కోర్సు పూర్తయిన సందర్భంగా ఈరోజు హైదరాబాద్ లోని ఈ సంస్థలో గ్రాడ్యుయేషన్ నిర్వహించారు. భారత వైమానిక దళం భారత సైన్యం నౌకాదళం తీరప్రాంత రక్షక దళం HAL మొదలైన సంస్థలకు చెందిన అధికారులు సిబ్బందికి మిత్ర దేశాలకు చెందిన వైమానిక సిబ్బందికి విమాన ట్రాఫిక్ సేవలలో శిక్షణ ఇస్తారు ఎయిర్ ఫోర్స్ అకాడమీ కమాండెంట్ వైస్ మార్షల్ డిఎస్ జోషి ఈ కవాతులో సమీక్ష అధికారిగా పాల్గొన్నారు గ్రాడ్యుయేషన్ పొందిన అధికారులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేసి సైనిక విమానయాన రంగంలో ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్లు కీలక పాత్ర పోషిస్తారని చెప్పారు.

PN